# సిఫారసు (షఫాఅత్)

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّهُ قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللهِ! مَنْ أَسْعَدُ النَّاسِ بِشَفَاعَتِكَ يَوْمَ الْقِيَامَةِ فَقَالَ ﷺ: **(لَقَدْ ظَنَنْتُ يَا أَبَا هُرَيْرَةَ أَنْ لَا يَسْأَلَنِي عَنْ هَذَا الْحَدِيثِ أَحَدٌ أَوَّلُ مِنْكَ لِمَا رَأَيْتُ مِنْ حِرْصِكَ عَلَى الْحَدِيثِ أَسْعَدُ النَّاسِ بِشَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ مَنْ قَالَ لَا إِلَهَ إِلَّا اللهُ خَالِصًا مِنْ قِبَلِ نَفْسِهِ).**

88- అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః ప్రవక్తా! ప్రళయదినాన మీ సిఫారసుకు అర్హత పొందే మహా అదృష్టవంతుడెవడు? అని నేనడిగాను. దానికాయన ఇలా చెప్పారుః "**ఈ విషయం గురించి నీకంటే ముందు మరెవ్వరు అడగరు అని నేననుకున్నాను. ఎందుకంటే నీలో హదీసుల పట్ల కాంక్ష, శ్రద్ధ ఎక్కువ ఉంది. (అయితే వినుః)**

**ప్రళయదినాన నా సిఫారసును పొందే అదృష్టవంతుడు తన హృద-యాంతర స్వచ్ఛతతో లాఇలాహ ఇల్లల్లాహ్ చదివినవాడు".** (బుఖారి 99).

***ఈ హదీసులో:***

ముఅహ్హిదీన్లకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సిఫారసు లభించును. వారిలో ఘోరపాపాలకు పాల్పడిన వారికి కూడా లభించును. మునాఫిఖులకు ఈ అదృష్టం లభించదు. వారు లాఇలాహ ఇల్లల్లాహ్ పలికినా, అందులో సత్యత మరియు స్వచ్ఛత ఉండదు గనుక. ప్రవక్త అనుచరలకు ఆయన సిఫారసు లభించునని ఈ హదీసు గొప్ప ఆధారం. ఇందులో లాఇలాహ ఇల్లల్లాహ్ ఘనత తెలిసింది. అది సర్వ కర్మలకు మూలమైనది. హదీసుల, ధర్మ విద్య కాంక్ష యొక్క ఘనత తెలిసింది. అబూ హురైర రజియల్లాహు అన్హు ఘనత మరియు హదీసులో ఆయనకు ఉన్న అధిక కాంక్ష గురించి తెలిసింది.